# SELF ASSESSMENT TERM 1 MODEL PAPER - 2024-25

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి - ఎన్. పార్థ సారథి – 9866647047

తరగతి : 6] ( గరిష్ట మార్కులు : 80 ) [సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి ) రెండు విభాగాలుంటాయి
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది
3. ప్రశ్న పత్రము ( పార్ట్ ఎ & బి ) చదువుకోవడానికి 15 ని. లు జవాబులు రాయడానికి 2.30 ని సమయం పడుతుంది.
4. పార్ట్ – ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్ – బి ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్ట్ – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్నీ ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు: 60 ] పార్ట్ – ఎ [ సమయం ; 2.00 గం ॥

### I. అవగాహన – ప్రతిస్పందన : (24 మార్కులు)

1 . అ) ఈ క్రింది గేయ పంక్తులను చదివి భావాన్ని రాయండి. 1 x 8 = 8

**అమ్మ చరణ తలమ్ములు .. .. బలమూ గర్వము**

అమ్మ పాదాలు తాకిన నేల శుభాలు పండించే పొలం వంటిది. అమ్మ కళ్ళలోని కాంతులు లోకానికి సుఖాన్ని, శాంతిని ఇస్తాయి. అమ్మే నా ధైర్యం, బలం, గర్వం, సర్వస్వం.

(లేదా)

**వాడి తాతగారి ముల్లె .. .. .. .. .. మాకొద్దీ తెల్ల దొరతనము**

వారి తాతలు సంపాదించిన ధనం మూట ఈ దేశంలో దాచిపెట్టినట్లు ఆంగ్లేయులు స్వదేశీయులమైన మామీద దాడి చేస్తున్నారు. అనవసరమైన జగడాలు పెట్టుకుంటున్నారు. ఏమాత్రం జంకు లేకుండా ఉన్నారు. మా మాట వినకుండా ఏకపక్షంగా అధికారం చెలాయించే వీరి అఘాయిత్యాలు ఆగిపోవాలి. అటువంటి తెల్లదొరతనము మాకు వద్దే వద్దు

**ఆ) క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 x 1 = 4 మా

ప్రశ్నలు :

2. ఈ గద్యంలోని మాటలు పిల్లి (రోమశుడు) ఎలుకతో (పలితుడు) తో అంటున్నది.

3. నిజానికి పిల్లికి ఎలుకకు జాతి వైర లక్షణం ఉంది. అందుకే ఎలుక బయటకు వస్తే పిల్లివలన తనకు ప్రాణగండం ఉందని భావించి పలితుడు బయటకు రాలేదు.

4." నిజానికి జాతి లక్షణం కాదనలేని వైర లక్షణం" – అను ఈ మాటలు పలితునివి (ఎలుక)

5. అర్థవంతమైన ప్రశ్న రాసినందులకు మార్కుని ఇవ్వవలెను

**ఇ) ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 x 1 = 4 మా

6. గాంధీ మహాత్ముడు పోరుబందరులో పుట్టాడు.
7. విద్యార్థి దశలో గాంధీజీ ఎక్కువ బిడియంతో ఉంది ఎవరితో కలిసిమెలిసి ఉండేవాడు కాదు.
8. గాంధీ 'కెటిల్' అనే మాటను తప్పుగా వ్రాశాడు.
9. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయాలి.

**ఈ) ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** 4 x 1 = 4 మా

**దొరలు దోచలేరు .. .. .. .. .. .. .. నేర్పరి సుమతీ!**

10. విద్యా ధనాన్ని దొంగలు ఎత్తుకపోలేరు
11. భ్రాతృ జనము (అన్నదమ్ములు) విద్యా ధనాన్ని పంచుకోలేరు
12. విద్యా ధనాన్ని దొరలు దోచలేరు.
13. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయాలి.

**ఉ) క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులను రాయుము** 4 x 1 = 4 మా

**ఉపకారికి నుపకారము .. .. .. .. .. .. .. .. నేర్పరి సుమతీ!**

14. ఉపకారికి ఉపకారం చేయడం గొప్ప విషయం కాదు
15. పై పద్యంలో మకుటం ' **సుమతీ** '
16. అపకారికి కూడా ఉపకారం చేసే వారిని నేర్పరి అంటారు
17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయాలి .

**వ్యక్తీకరణ – సృజనాత్మకత : (36 మార్కులు)**

**ఈ క్రింది వానిలో లఘు ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాలలో జవాబులను రాయండి** 2 x 2 = 4 మా

18. మమకారం పాఠ్య భాగ కవిని గురించి రాయండి

రచయిత పేరు : చిలుకూరి దేవపుత్ర

పుట్టిన ఊరు : అనంతపురంజిల్లా కాల్వపల్లె

కాలం : 24.4.1952 18.10.2016

రచనలు: ఏకాకి నౌక చప్పుడు, చివరి మనుషులు, బందీ వంకరటింకర, ఆరుగ్లాసులు (కథా సంపుటాలు)

అద్దంలో చందమామ, పంచమం (నవలలు)

పురస్కారాలు: తెలుగు విశ్వవిద్యాలయం 'ధర్మనిధి' పురస్కారం చా.సో.సాహితీసత్కారం, జాషువా పురస్కారం

**19. వన సంతర్పణలో పూర్ణయ్య తృప్తికి కారణం ఏమిటి ?**

అందరి తృప్తిలోనూ తన తృప్తిని చూసుకొనే ఉత్తముడు పూర్ణయ్య. అందుకే తనకు కూరలు..మిగలలేదని బాధ పడలేదు. అందరూ కూరలు పూర్తిగా తినేశారంటే తను వండించిన కూరలు చాలా రుచిగా ఉండి ఉంటాయని గ్రహించి చాలా తృప్తి పడ్డాడు.

తనకు ఒక గరిటెడు పప్పు, కొద్దిగా పచ్చడి, గుప్పెడు పులిహోర మిగిలాయి. అంటే అవి కూడా చాలా రుచిగా ఉన్నాయి. అందుకే మిగలలేదు. అందరూ సంతృప్తిగా కడుపుల నిండా తిన్నారు. తను కొసరి కొసరి వడ్డించాడు. అంటే తన ఆప్యాయత, వంటల రుచి అందరికీ నచ్చిందన్నమాట. అందుకే పూర్ణయ్య తృప్తి పడ్డాడు.

**ఈ క్రింది వానిలో వ్యాస ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులను రాయండి** 4 x 8 = 32 మా

20. ఎటువంటి వారికి సహాయం చేయాలి? ఈ విషయాన్ని కవి ఎలా తెలియజేశారు?

పేదవారికి సహాయం చేయాలి. ఈ విషయాన్ని కవిగారు చాలా చక్కగా వివరించారు. ధనవంతునికి చేసిన సహాయం వలన ప్రయోజనం లేదు. పేదవారికి చేసిన సహాయం వలన మంచి ప్రయోజనం కలుగుతుంది. ఎండిపోతున్న చేలమీద వర్షం పడితే ప్రయోజనం ఉంటుంది. అదే వర్షం సముద్రంమీద పడితే ప్రయోజనం లేదు. అంటే పేదవాడికి డబ్బు అవసరం. వాడిన చేనుకు వర్షం అవసరం. పేదవాడిని ఎండిపోతున్న చేనుతో పోల్చాడు. ధనవంతుని వంటి సముద్రంపై పడిన వాన వృథా అని ధనవంతుని సముద్రంతో పోల్చి చక్కగా చెప్పారు.

(లేదా)

**'అమ్మ ఒడి' పాఠం ఆధారంగా అమ్మ గొప్పతనాన్ని పాఠం ఆధారంగా రాయండి**

అమ్మ ఒడిలోనే పిల్లలు మాటలు నేర్చుకొంటారు. ఏ జ్ఞానమైనా అమ్మ ఒడిలోనే నేర్చుకోవడం ప్రారంభిస్తారు. కాబట్టి అమ్మ ఒడి పిల్లలకు తొలి బడి. అమ్మ ఒడిలోనే జేజే పెట్టడం (నమస్కరించడం) నేర్చుకొంటారు. కాబట్టి అమ్మ ఒడి పిల్లలకు తొలి గుడి. అమ్మ దైవం కంటే గొప్పది. తన పిల్లలను తాను సృష్టించి, బ్రహ్మతో సమానమైంది. తను పెంచుతూ, రక్షిస్తూ విష్ణువుతో సమానమైంది. వారిలోని చెడు లక్షణాలను తొలగిస్తూ శివునితో సమానమైంది. అందుకే అమ్మ దైవం కంటె గొప్పది. అమ్మ మాటలు నేర్పుతుంది. మంచి ఆలోచనలు నేర్పుతుంది. తన చిరునవ్వులతో పిల్లలలోని తెలివిని అభివృద్ధి చేస్తుంది. అమ్మ మృదువైన మాటలే పిల్లల చెవులకు ఆభరణాలు. అమ్మ మనసంతా అనురాగంతో నిండి ఉంటుంది. అమ్మ చల్లని చేతులకు పెట్టడమే తెలుసు, అమ్మ పవిత్రపాదాలు తిరిగిన చోట అంతా మంచి జరుగుతుంది. అమ్మ చూపులు సోకినంత మేరా ఆనందం పెరుగుతుంది. అందుకే అమ్మ గొప్పది

**21. ఇతరుల మేలు కోసం మీరెప్పుడైనా ఏదైనా చేసి తృప్తి చెందిన సందర్భం చెప్పండి.**

నా పేరు గాయత్రి , నా స్నేహితురాలు పేరు స్రవంతి . మేమిద్దరం ప్రతిరోజూ సైకిళ్లపై పాఠశాలకు వెళ్తాం. మేము ఒకసారి పాఠశాలకు వెళుతున్నాం. దారిలో ఒక మలుపులో ఒక బండి వేగంగా వచ్చి స్రవంతి సైకిల్ ని ఢీ కొట్టింది. ఇద్దరం పడిపోయాం . స్రవంతికి దెబ్బలెక్కువ తగిలాయి. అటుగా వెడుతున్న ఆటోను ఆపాను. స్రవంతి, నేనూ ఆటో ఎక్కాం అంతకుముందే ఒక అంకుల్ దగ్గర ఫోను అడిగి, ఇంటికి ఫోన్ చేశాను. దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెడుతున్నట్లు చెప్పాను. ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వెళ్లగానే మాకు ప్రాథమిక చికిత్స చేశారు. ఈ లోగా మా నాన్నగారు వచ్చారు. నా ధైర్యానికి మా నాన్నగారు మెచ్చుకొన్నారు. డాక్టరుగారు కూడా నన్ను మెచ్చుకొన్నారు. మర్నాడు పాఠశాల ఉపాధ్యాయులూ మెచ్చుకొన్నారు. ఇతరులకు సహాయం చేస్తే, ఆ సహాయం పొందిన వారే కాకుండా అందరూ మెచ్చుకొంటారని నాకప్పుడే తెలిసింది. చాలా ఆనందం కల్గింది.

*( ఈ విధంగా విద్యార్థులు వారు చేసిన ఏదైన పని తృప్తి కలిగించిన అంశాన్ని రాయాలి)*

(లేదా)

**సమయస్ఫూర్తి కథను సొంతమాటలలో రాయండి.**

పంచవటం అనే ప్రాంతంలోని ఒక మర్రిచెట్టు తొర్రలో రోమశుడు అనే పిల్లి, ఆ చెట్టు కింద కన్నంలో పలితుడు అనే ఎలుక ఉండేవారు. ఒక రోజు రోమశుడు వేటగాడు పన్నిన వలలో చిక్కుకున్నాడు. పిల్లి వలలో పడినందుకు ఎలుక సంతోషించింది. అదే సమయంలో చంద్రకుడు అనే గుడ్లగూబ ఎలుకను చూసి అక్కడికి వచ్చింది. గుడ్లగూబను చూచి ఎలుక భయపడింది. ప్రమాదం ఎదురైనప్పుడు భయపడకూడదు అనుకుంటూ పిల్లికి దగ్గరగా వెళ్ళాడు. "మనం శత్రువులమైనా ఇక్కడే ఉంటున్నాము. ఒకరికొకరు అపకారం చేసుకోలేదు. గుడ్లగూబ నుండి నువ్వు నన్ను కాపాడితే, నిన్ను వేటగాడి నుండి నేను కాపాడుతాను అని చెప్పింది. అందుకు సంతోషించిన పిల్లి సరేనంది.

పిల్లి, ఎలుక స్నేహంగా మాట్లాడుకోవడం చూసి గుడ్లగూబ భయపడి వెళ్ళిపోయింది. అంతలో వేటగాడు కుక్కలతో రావడం గమనించిన పిల్లి తనను తొందరగా రక్షించమని ఎలుకను అడిగింది. సరేనంటూ ఎలుక వలను కొరుకుతున్నట్లు నటించి, వేటగాడు దగ్గరకు వచ్చే వరకు ఆగి, అప్పుడు త్రాళ్ళు కొరికింది. పిల్లి చెట్టెక్కి వేటగాడి నుండి తప్పించుకుంది.

వేటగాడు వెళ్ళిన తరువాత పిల్లి ఎలుక కన్నం దగ్గరకు వచ్చి ఎలుకను పిలిచి స్నేహంగా ఉందామని కలిసిమెలిసి బతుకుదామని అంది. ఎలుక కొద్దిగా తల బయటకు పెట్టి "ఇందాక ఇద్దరికీ అవసరం ఉంది. నీ వలన నేను రక్షింపబడ్డాను. నేను నిన్ను కాపాడాను. ఇద్దరికీ లాభం జరిగింది. కాని మనది జాతి వైరం. నేను బయటకు వస్తే నన్ను నువ్వు చంపక మానవు. అది నాకు తెలుసు" అని కన్నంలో దూరింది. తన ఎత్తు పారకపోయేసరికి పిల్లి నిరాశపడింది.

**22. జాతీయ జెండా రూపశిల్పి – పింగళి వెంకయ్య గురించి సొంతమాటల్లో రాయండి.**

పింగళి వెంకయ్యగారు మన జాతీయ జెండాను తయారుచేశారు. అందుకే ఆయనను జెండా వెంకయ్య అంటారు.ఆయన కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రులో జన్మించారు. ఆయన పుట్టిన తేదీ 2.8.1878. ఆయన దేశభక్తితో 19వ ఏట సైన్యంలో చేరారు. 1906లో కలకత్తాలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలలో ఎగరేసిన బ్రిటిష్ జెండా చూసి, మన దేశానికి 'జెండా తయారుచేయాలని సంకల్పించారు. త్రివర్ణ పతాకం, మధ్యలో రాట్నంతో తయారుచేశారు.

భారతీయుల ఆత్మాభిమానానికి, దేశ సార్వభౌమాధికారానికి గుర్తు అయిన జాతీయ జెండాను రూపొందించిన వారు పింగళి వెంకయ్య. గాంధీగారి ఆదేశంతో 1921లో విజయవాడలో మూడుగంటల్లో జాతీయ జెండాను రూపొందించారు. అందులో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులుంటాయి. మొదట మధ్యలో రాట్నం ఉండేది. తరువాత దాని స్థానంలో అశోక చక్రం చేరింది. భారతీయులలో ఉద్యమస్ఫూర్తిని కలిగించి, భారతీయులందరిని ఏకతాటిపై నడిపిన జాతీయ జెండా రూపశిల్పి ఆంధ్రుడవడం మనకు గర్వకారణం. ఆయన 4.7.1963న స్వర్గస్థులయ్యారు.

(లేదా)

**తెలుగుభాష, సంస్కృతులపై 'శంకరంబాడి సుందరాచారి' సాధికారతను తెలిపే సంఘటనను సొంత మాటల్లో రాయండి.**

బెనారస్ విశ్వవిద్యాలయంలో సాయంత్రం 4 గంటలకు శంకరంబాడి వారి ఉపన్యాసం ఉంది. ఆయన 6 గంటలకు వచ్చారు. అప్పటికే ఎదురుచూసి చూసి పిల్లలు విసిగిపోయారు. "ఇప్పుడు మొదలెడితే ఎప్పటికి వదుల్తాడో" అని బరంపురం కుర్రాడు అన్నాడు. ఆయన విన్నారు. తన ఉపన్యాసం మొదలుపెట్టి, ముగించేలోగా లేచి వెళ్లమని ఆ అబ్బాయిని శంకరంబాడి వారు సవాల్ చేశారు.

తెలుగుభాష గురించి చక్కగా చెప్పారు. కోడికూతతో ప్రారంభమయ్యే తెలుగువారి జీవితం గురించి, పల్లె పడుచుల కూనిరాగాలు, పశువుల అరుపులూ, పిట్టలకూతలూ, జానపద గీతాలు, పల్లెసుద్దులు, అమ్మ పాడే భక్తి గీతాలు, పిల్లల ఆటలు, పాటలు వర్ణించారు. గంగిరెద్దులు, హరిదాసులు, రచ్చబండ కబుర్లు మొత్తం తెలుగు సంస్కృతిని, భాషను ఆడుతూ, పాడుతూ గంటన్నరపాటు చెప్పారు. ఆయన సాధికారతకు అందరూ మంత్రముగ్ధులై విన్నారు. ఇంకా ఇంకా చెప్పమన్నారు. అక్కడే 'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' పాడారు. మరో అరగంట మాట్లాడారు.

ఎన్. పార్థ సారధి – 9866647047

**23. మీరు బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు పిల్లలంతా ఒకచోట చేరి ఉండటంతో కనుల పండుగగా ఉంటుంది కదా ! ఆ పిల్లల కేరింతలు, ఆటలు, వాళ్ల మధ్య చిన్న చిన్న తగాదాలు.... వీటిని గురించి మిత్రునికి లేఖ రాయండి.**

అద్దంకి,
11.12.2024 .

ప్రియమైన గాయత్రికి,

నీ స్నేహితురాలు జ్యోత్స్న వ్రాయు లేఖ.
ఇక్కడంతా క్షేమం. అక్కడ మీరంతా క్షేమమని తలస్తున్నాను.

మొన్న వేసవి సెలవులు వచ్చాయి కదా ! ఆ సెలవులలో మా కుటుంబం, మా పెదనాన్న గారి కుటుంబం, మా బాబాయి గారి కుటుంబం కలిసి అమలాపురంలోని మా. మేనత్త గారింటికి వెళ్లాం.

వాళ్లది పెద్ద పెంకుటిల్లు. ఇంటి ముందు బోలెడంత స్థలం. ఇంటి వెనక పెద్ద కొబ్బరితోట ఉంది. అక్కడ మామిడి, జామ, సపోటా లాంటి చెట్లు చాలా ఉన్నాయి.

మేము మొత్తం 12 మంది పిల్లలం పోగయ్యాం . చాలా అల్లరి చేశాం. పెరట్లోని చెట్లెక్కేశాం. చెరువులో ఈతలు కొట్టాం. కోతి కొమ్మచ్చి, వాలీబాల్, కుంటాట, తొక్కుడు బిళ్ల ఎన్నో ఆటలు ఆడాం. ట్రాక్టరు, ఎడ్లబండి ఎక్కి ఊళ్లన్నీ తిరిగేశాం. ఈ సారి మీ కుటుంబం కూడా రండి. కోనసీమకు భూతల స్వర్గం అని పేరు. చూద్దురుగాని, ఉంటామరి.

ఇట్లు,
నీ స్నేహితురాలు,
XXXXXXXXX.

చిరునామా :
ఎన్. వి. ఎల్ కమల గాయత్రి , 6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అద్దంకి ,
బాపట్ల జిల్లా,

(లేదా)

**ఆంగ్లేయుల పాలనలో మగ్గిన సగటు భారతీయుని ఆవేదనను ఏకపాత్రగా రాయండి. ప్రదర్శించండి.**

**భారతీయుడు**

నేను భారతీయుడను. నా పేరు ఏదైతేనేం? నేను సగటు భారతీయుడిని, మా పాలకులు తెల్లవాళ్లు. నాకు స్వేచ్ఛ లేదు. నేను ఇష్టపడిన చదువును చదువుకోలేక పోయాను. నచ్చిన ఉద్యోగం చేయలేకపోయాను. నేను బడిలో చదివేటపుడు గాంధీ టోపీ పెట్టుకొని బడిలోకి వెళ్లాను. అంతే, చచ్చేలా కొట్టారు. ఎదిరించాను. ఇంకా గట్టిగా కొట్టారు. నాకు భయం వేయలేదు. పౌరుషం పెరిగింది. మరునాడు రాట్నం కూడా పట్టుకెళ్లాను. మళ్లీ కొట్టారు. జైలులో పెట్టారు. పది సంవత్సరాలు జైలులో గడిపాను. విడుదలయ్యాక స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాను. గొంతెత్తి బిగ్గరగా 'వందేమాతరం' పాడాను. ఊరూరా తిరిగాను. నన్ను భయపెట్టే కొద్దీ నాలో స్వాతంత్ర్య కాంక్ష పెరిగిపోయింది. తిండిలేదు, నీరసం. అనేక రోగాలు పట్టుకొన్నాయి. నాకు మరణ భయం లేదు. భారతమాత సేవను వదలను. అదిగో పోలీసులు వచ్చారు. జైలు నుంచి వస్తే మళ్లీ మాట్లాడతా.

సంగ్రహణాత్మక మదింపు – 1 - 2023-24

ప్రథమ భాష - తెలుగు

పార్టు - బి

తరగతి : 6] ( గరిష్ట మార్కులు : 20 ) [సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 – 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు ; ఎన్. వి. ఎల్ . కమల గాయత్రి క్రమ సంఖ్య : 612

---

భాషాంశాలు (20 మార్కులు)

**గీత గీసిన పదాలకు సరైన జవాబులు బ్రాకెట్లలో గుర్తించండి.**

24. సొంత లాభం సుంతైన మానుకొని పొరుగువారికి తోడుపడాలి. **(అర్థాన్ని గుర్తించండి)** ( బి )

ఎ) ఎక్కువైన **బి) కొంచమైన** సి) అధికమైన డి) శూన్యమైన

25. గురువుగారు తనకు పుత్ర వాత్సల్యంతో సంగీత పాఠాలు చెప్పారని ( బి )

బాలమురళికృష్ణగారు అన్నారు. **(అర్థాన్ని గుర్తించండి)**

ఎ) ఆవేశం **బి) ప్రేమ** సి) ఆవేదన డి) దుఃఖం

26. పూర్వం రాజులు రాజ్యం కోసం యుద్ధం చేసేవారు. ( డి )

**(సమానార్థక పదాలను గుర్తించండి)**

ఎ) మైత్రి, స్నేహం బి) ధనం, సంపద సి) ఎత్తు, పైఎత్తు **డి) రణం, పోరాటం**

27 . భాస్కరుడు తూర్పున ఉదయిస్తాడు. లోకానికి వెలుగునిచ్చేవాడు సూర్యుడు ( ఎ )

**(సమానార్థక పదాలను గుర్తించండి)**

**ఎ ) భాస్కరుడు, సూర్యుడు** బి) తూర్పు, వెలుగు

సి) ఉదయించడం, లోకం డి) సూర్యుడు, చంద్రుడు

28. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు **(వ్యతిరేకపదాన్ని గుర్తించండి)** ( బి )

ఎ) వెలుతురు **బి) చీకటి** సి) మసక డి) కాంతి

29. సంతోషం సగం బలం, **(వ్యతిరేక పదాన్ని గుర్తించండి)** ( బి )

ఎ) ఆనందం **బి) విచారం** సి) ముదము డి) అనురాగం

30. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి. **(వికృతి పదాన్ని గుర్తించండి )** ( డి )

ఎ) దిష్టి బి) దివ్యము సి) ద్వీపము **డి) దివ్వె**

31. చిన్నపిల్లలకు **కతలంటే** చాలా ఇష్టం. **(ప్రకృతి పదాన్ని గుర్తించండి)** ( బి )

ఎ) కైత **బి) కథ** సి) కవిత డి) కావ్యం

32. కింది వానిలో **పరుషాలు** గుర్తించండి. ( ఎ )

**ఎ) క, చ, ట,త,ప** బి) య, ర, ల,వ సి) ష,శ,స,హ డి) గ,జ,డ,ద,బ

33. కింది పదాలలో **సంయుక్తాక్షర** పదాన్ని గుర్తించండి. ( డి )

ఎ) అట్ట బి) నత్త సి) కప్ప **డి) కుర్చీ**

34. మోక్ష పుస్తకం **చదువుతుంది (భాషాభాగాన్ని గుర్తించండి)** ( బి )

ఏ) అవ్యయం **బి) క్రియ** సి) సర్వనామం డి) నామవాచకం

35. **లింగ వచన విభక్తులు లేని పదాన్ని** ఏమంటారు ? ( డి )

ఎ) క్రియ బి) సర్వనామం సి) నామవాచకం **డి) అవ్యయం**

36. "వాడెక్కడ" పదానికి సరైన **పదవిభజనను** గుర్తించండి. ( బి )

ఎ) వాడె + ఎక్కడ **బి) వాడు + ఎక్కడ** సి) వాడి ఇక్కడ డి) వాడు + అక్కడ

37. "అది + ఎట్లు" పదాలను **కలిపి రాయండి.** ( బి )

ఎ) అదిఎట్లు **బి) అదెట్లు** సి) అదొట్లు డి) అదిట్లు

38. **బాలబాలికలు** *సమాసం పేరు* ( సి )

ఎ) ద్విగు సమాసం బి) కర్మధారయ సమాసం **సి) ద్వంద్వ సమాసం** డి) షష్టీతత్పురుష సమాసం

39. రవి**తో** రహీం బడికి వెళ్ళాడు. (గీతగీసిన అక్షరం ఏ **విభక్తి ప్రత్యయం**?) ( ఎ )

**ఎ) తృతీయా విభక్తి** బి) ప్రథమా విభక్తి సి) చతుర్థీ విభక్తి డి) సప్తమీ విభక్తి

40. పద్మ నిద్రలేచి, స్నానం చేసి, బడికి వెళ్ళింది. **(ఇది ఏ రకమైన వాక్యం?)** ( సి )

ఎ) సామాన్యవాక్యం బి) సంయుక్తవాక్యం **సి) సంశ్లిష్టవాక్యం** డి) క్రియారహిత వాక్యం

41. ధైర్యం **(సొంత వాక్యాన్ని రాయండి)**

**కష్టం వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలి**

42. ఆశ్చర్యం **(సొంత వాక్యాన్ని రాయండి)**

**నేను ఆకాశంలో వింతను చూసి ఆశ్చర్యపోయాను**

43. ఉబలాటం **(సొంత వాక్యాన్ని రాయండి)**

**నాకు ఢిల్లీ నగరాన్ని చూడాలని చాలా ఉబలాటంగా ఉంది.**

*సొంతవాక్యాలు విద్యార్థికి నచ్చిన విధంగా అర్థవంతంగా రాస్తే మార్కులు ఇవ్వవలెను*

ఎన్. పార్థ సారథి – 9866647047